www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 87 | సోమవారం | 20, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మహాకుంభ్‌మేళాలో పేలిన సిలిండర్

### 18 గుడారాలు ఆహుతి

**మహాకుంభ్ నగర్(యూపీ)(వార్త వేదిక సూర్య):** మహాకుంభ్ మేళాలో ఆదివారం సిలిండర్ పెద్ద అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 19లో 18 గుడారాలు దగ్ధం అయ్యాయి.



అయితే ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. 18 గుడారాలకు మంటలు పాకడంతో వెంటనే 15 అగ్నిమాపక శకటాలను తరలించామని, మంటలను ఆర్పేశామని కుంభ్‌మేళా ప్రధాన అగ్నిమాపక అధికారి ప్రమోద్ శర్మ తెలిపారు. దీనికి ముందు అఖాడా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ భాస్కర్ మిశ్రా మాట్లాడుతూ మహాకుంభ్ మేళా సెక్టార్ 19లో రెండు ఎల్‌పిజి సిలిండర్‌లు పేలాయి, దాంతో క్యాంపుల్లో పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు.



# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు

**హైదరాబాద్,జనవరి19(వార్త వేదిక సూర్య):** సింగపూర్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది.రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్‌లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు.

క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్, అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

## కేజ్రీవాల్ కారుపై

# రాళ్ల దాడి

- మాకు సంబంధం లేదన్న బీజేపీ



**న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య):** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ దాడికి పాల్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానానికి ప్రచారం చేస్తుండగా కేజ్రీవాల్ కారుపై ఇటుకలు, రాళ్లతో దాడి చేశారని ఆ పార్టీ ఆరోపించింది. దాడికి సంబంధించిన వీడియోను కూడా పార్టీ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో షేర్ చేసింది. మరోవైపు, కేజ్రీవాల్ తన కారుతో ఇద్దరు యువకులను ఢీకొట్టారని బీజేపీ ఆరోపించింది.

అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ నేత పర్వేష్ వర్మ అనుచరులు దాడి చేశారని శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. కేజ్రీవాల్ కారుపై రాళ్లు రువ్వారని పేర్కొంది. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీలో ప్రచారం చేస్తున్నప్పుడు ఆయనపై ఈ దాడి జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. స్థానికులు జోక్యం చేసుకుని దుండగులను తరిమి కొట్టినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.ఆమ్‌ఆద్మీ పార్టీ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఆరోపించిన దాడికి సంబంధించిన వీడియోను కూడా షేర్ చేసింది. ఓటమి భయంతోబీజేపీ భయాందోళనకు గురవుతోందని ఆ పార్టీ పేర్కొంది. అరవింద్ కేజ్రీవాల్‌పై దాడి చేసేందుకు బీజేపీ తన గూండాలను సిద్ధం చేసింది. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ గూండాలు కేజ్రీవాల్ ప్రచారం చేయకుండా ఇటుకలు, రాళ్లతో దాడి చేసి గాయపరి చేందుకు ప్రయత్నించారని ఆ పార్టీ ఆరోపించింది. ఈ పిరికి దాడికి కేజ్రీవాల్ భయపడరని ఆ పార్టీ పేర్కొంది. ఢిల్లీ ప్రజలు మీకు తగిన సమాధానం చెబుతారని హెచ్చరిస్తూ పోస్ట్ పెట్టింది ఆప్.

### మాపైనే ఆప్ దాడి: బీజేపీ

తమ కార్యకర్తలపై ఆప్ వర్గాలు దాడికి యత్నించాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ ఘటన తర్వాత బీజేపీ నేత పర్వేష్ వర్మ కూడా గాయపడినవారిని పరామర్శించేందుకు లేడీ హార్డింజ్ ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ప్రవేష్ వర్మ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో షేర్ చేశారు. కేజ్రీవాల్ తన కారుతో ఇద్దరు బీజేపీ కార్యకర్తలను ఢీకొట్టారని ఆరోపించారు.

# బీ కేర్ఫుల్.. రేవంత్ రెడ్డి

- అధికారుల మీద మంత్రులకు పట్టు ఉందా లేదా ?
- అధికారుల బ్రోకర్ల లాగా మారిపోయి వేధిస్తున్నారు.
- 50 వేల నుండి 2 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారు
- జవహర్ నగర్ కూల్చివేతలపై ఈటల రాజేందర్



**హైదరాబాద్,జనవరి19(వార్త వేదిక సూర్య):** పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం. దీనికంటే దానికి రెడీ. ఎంత కొట్లడానికి అయిన సిద్ధం. బీ కేర్ఫుల్. నిజాం సర్కార్ కాదు. బాస్‌ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదు. ఈ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తున్నా...బద్దం బాల్ రెడ్డి, దత్తాత్రేయ, నరేంద్ర అండగా నిలబడి పేదలకు ఇల్లు ఇప్పించారు. బీజేపీ నాయకులు పేదలకు అండగా ఉన్న చరిత్ర ఉంది. నిర్బంధలకు ఎదిరించి నిల బడ్డారు. ఆ గూడు చెదరగొట్టాలని ప్రయత్నిస్తే ఖబర్దార్. మా పార్టీ ఎదుగుదుల ఇష్టం లేనివారు అబద్దాల పుట్టిస్తారు. అలాంటి వాటిని మేము పట్టించుకోము.

మల్కాజిగిరిలో ఓడిచడం నీ జేజమ్మ తరం కాదు అని అప్పుడు చెప్పిన. ఇప్పుడు చెప్తున్నా.. రాబోయే రోజుల్లో బీజేపీనీ ఓడించడం ఎవరి తరం కాదు. రేపటి శకం బిజెపిది. 7-10 శాతం లంచం ఇస్తే తప్ప బిల్లు బయటకు రాని పరిస్థితి. ఇళ్ళల్లో ఉండేవాళ్ళు కూడా దుఖానాలు తెరిచారు. అత్యంత అసమర్థ, అవినీతి, సమన్వయం లేని పాలన రేవంత్ రెడ్డి పాలన. మళ్ళీ అధికారంలోకి వస్తామో లేదో అని అందినకాడికి దండుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి.. 3 నెలలు పాటు హైడ్రా పేరిట పెదల ఇల్లు కూలగొట్టారు. ఇప్పుడు బస్తీల్లో ఉన్న ఇళ్ళ మీద పడ్డారు. దేశంలో అతిపెద్ద, పురాతన స్లమ్ బాలాజీనగర్, జవహర్ నగర్. ఇక్కడ దేశ వ్యాప్తంగా వచ్చిన వారు 1985 నుండి ఇక్కడ పిల్లలతో నివాసం ఉంటున్నరు. వీరు కూరగాయలు, పళ్ళు అమ్ముకొని, బట్టలుతికి, బోల్లు తోమి బ్రతుకుతున్నారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. తెలంగాణ, యుపి, బెంగాల్, బీహార్, ఆంధ్రా వాళ్ళు ఉంటారు. వీరంతా ఇళు కొనుక్కొని ఉంటున్నారు.

1941లో సైనికులకోసం 5977.3 ఎకరాల భూమిని 4 లక్షల యాభై వేలకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం సేకరించి ఇచ్చింది. ఈ భూమి 1948 వరకు సికింద్రాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ అదీనంలో ఉండేవి. నిజాం పాలన అంతం అయ్యి స్వాతంత్రం వచ్చాక.. సైనికులకు సొసైటీకీ 1951 MEOకు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేర్ టేకర్‌గా మాత్రమే నియమించింది. ఈ భూమికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. రక్షణ శాఖకు సంబంధించిన భూమి.సైనికులు అమ్ముకుంటే పేదలు కొనుక్కున్నారు. 1994 గుడిసెలు కూల్చివేయాలని అప్పటి రెవెన్యూ మంత్రి కమతం రామచందర్ అదేశలిస్తే టైగర్ నరేంద్ర నాయకత్వంలో ఎదురుతిరిగి ఆపేసారు. మళ్ళీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ ఇల్లు కూలగొట్టలని చూస్తున్నారు. రెవెన్యూ అధికారులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్ల ఆగడాలు పెరిగిపోయాయి. ఎప్పుడు కూలగొడతారో అని భయపడుతున్నారు. 1998 అరుంధతి నగర్లో 1705 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకున్నవారికి భూములు ఇచ్చారు. ఆ ఇళ్లను ఇప్పుడు కూలుస్తారట.మాజీ సైనికులు కోర్టుకు పోతే రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టి కాయలు వేసింది.

మిగతా 2లో..



## ముగిసిన సింగపూర్ పర్యటన

- చివరి రోజున వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు
- నేటి రాత్రి దావోస్‌కు బయల్దేరుతున్న సీఎం బృందం
- రేపటి నుంచి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

**హైదరాబాద్,జనవరి19(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్‌కు బయల్దేరనున్నారు. సోమవారం దావోస్‌కు చేరుకుంటారు. అక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టు బడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయల్దేరుతోంది. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది.

చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపారసంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ,బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్‌తో చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.

### విజయవంతమైన సింగపూర్ పర్యటన

సింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది.



ఆస్ట్రేలియాలో ఘనంగా మెల్బోర్న్ తెలుగు అసోసియేషన్ సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ & టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , సాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి , క్రీడా వ్యవహారాల సలహా దారు జితేందర్ రెడ్డి

## యోగ్యమైన భూములకు షరతులు లేకుండా

# ఎకరానికి 12 వేల రూపాయలు

- వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి 12 వేలు
- అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు
- గ్రామసభల్లో నిష్పక్షపాత ఎంపిక
- ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం,జనవరి19(వార్త వేదిక సూర్య):** ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుంది. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు ఇస్తాం. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపో హలు, అనుమానాలు పెట్టుకోకండి గ్రామ సభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాను. ఎర్రుపాలెం మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాము. ఎర్రుపాలెం మండలంలో టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రం, పేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాము. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్ లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామాన్ని సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తాము. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మాణం చేసి పూర్వ వైభవం తీసుకువస్తాం.



## పసుపు బోర్డు ఏర్పాటును

# స్వాగతిస్తున్నాం

- పసుపుకు రూ 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలి
- దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ విధించాలి
- అప్పుడే పసుపు రైతుకు సంపూర్ణ ప్రయోజనం లభిస్తుంది
- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలి
- మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరు
- బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తడి చేశాను
- త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశాను
- నిజామాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్,జనవరి19(వార్త వేదిక సూర్య):** పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. అయితే, క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు.

మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఈనెల 21 నుండి మండలంలో గ్రామసభలు

**భూదాన్ పోచంపల్లి,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** ఈనెల 21 నుండి 24 తేదీ వరకు గ్రామపంచాయతీలో ఉదయం 9:00 నుండి గ్రామ సభలు జరుగునని ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావులు తెలిపారు. ఈనెల 21న జలాల్పూర్, మెహర్ నగర్,గౌస్కొండ,పెద్ద రావులపల్లి,సాయి నగర్,జగత్ పల్లి, ఈనెల 22న పెద్దగూడెం, జూలూరు, కనుముకుల, దంతూ ర్, వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి, 23న కప్రాయ పల్లి, రామలింగంపల్లి, జిబ్లక్ పల్లి, దో తి గూడెం, అంతమ్మగూడెం, 24న శివారెడ్డి గూడెం, భీమనపల్లి, ఇంద్రియాల, పిలాయిపల్లి,దేశ్ముఖి గ్రామాల్లో గ్రామసభలు జరుగునని తెలిపారు.



## లలితా జ్యువలరీ షోరూం ప్రారంభించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే

**మిర్యాలగూడ,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువలరీ షోరూం ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా బ్యూరో,జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షకులు క్లీన్ హెూం- గ్రీన్ హెూం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు సహ ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ ఏపీ లింగోటం ఆధ్వర్యంలో గతంలో 36వేల చెట్లు నాటి సంరక్షిస్తూ ప్రస్తుతం ఈ సంవత్సరంలో రోజు 5 పండ్ల మొక్కలు



నాటాలని లక్ష్యంతో ఆదివారం 19 వ రోజు 5 పండ్ల మొక్కలు నల్గొండ లోని సాయి సదన్ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను ప్రజలే రక్షించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిమాట్లాడుతూ అదిమల్ల మణి రాజు ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి చేస్తూ మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం గత 7 ఏడు సంవత్సరాల నుండి విరివిగా మొక్కలు నాటుతూ ఇప్పటి వరకు 36 వేల మొక్కలు నాటి సంరక్షిస్తూ, ఈ సంవత్సరం పక్షులు, జంతువులు,మనుషుల కోసం ప్రతి రోజు 5 పండ్ల మొక్కలు నాటలని నిర్ణయించుకుని ముందుకు పోతున్న సందర్భంగా వారిని అభినందిస్తున్నాను. ప్రతి ఒక్కరము మనిషికి ఒక మొక్క నాటి సంరక్షించాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, నాగిరెడ్డి, నరసయ్య, రామకోటి, ప్రభాకర్ , శ్రీనివాస్ మల్లికార్జున్, శరత్, చంద్రశేఖర్ పి ఆర్ టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చిలుమల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాభై వేలు మొదటి బహుమతి అందజేసిన విప్పలపల్లి జితేందర్ యాదవ్

**మొదటి బహుమతి గెలుచుకున్న ధోనియాల టీం**

**దేవరకొండ, జనవరి 19 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలం దోనీయాల గ్రామంలో ఇంటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి గెలుచుకున్న దోనియాల క్రికెట్ టీం రెండవ బహుమతి గెలుచుకున్న మిర్యాలగూడ నాగన్న టీం. మొదటి బహుమతి దాత విప్పలపల్లి జితేందర్ యాదవ్ మాట్లాడుతూ. యువత అన్ని రంగాల్లో ముందుండాలని రానున్న రోజుల్లో వాళ్ళ సొంత పనులతో సహా మధ్య మధ్యలో క్రీడాల్లో కూడా పాల్గొని కిడాస్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన సూచించారు అదేవిధంగా రానున్న రోజుల్లో ధోనియాల గ్రామంలో యువత ఇంకా



ఉన్నతమైన క్రికెట్ ఆడాలని అలా ఆడేవారినకి మా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. రెండవ బహుమతి దాత మేరెడ్డి సందీప్ రెడ్డి. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దాత ఇస్లావత్ అభిషేక్ నాయక్. అన్నదాత ఇరిగి విజయ్ స్వాతి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఆర్గనైజర్స్ ఎలిమినేటి లింగయ్య. గుండాల నరసింహ ఇరిగి విజయ్. కుక్కమూడి చింటు. ఎలిమినేటి గణేష్. కార్తీక్ ఫేజర్. ప్రవీణ్. సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బీ కేర్ఫుల్.. రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అయినా బుద్ధి రాలేదు. ఇక్కడ ఎంపీగా గెలిచిన నీకు బాలాజీ నగర్ బాధలు తెలుసు కదా.. ఎందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు? పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం. దీనికంటే దానికి రెడీ. ఎంత కొట్లడానికి అయిన సిద్ధం. బీ కేర్ఫుల్.

నిజాం సర్కార్ కాదు. బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదు. దమ్ము ధైర్యం ఉంటే కోర్టులో ఆధారాలు సమర్పించండి. జవహర్ నగర్ కంపు వాసనతో ఉంటున్నారు, విషపు నీళ్ళతో ఇబ్బంది పడుతున్నారు. దిక్కులేని వారు మాత్రమే ఉంటున్న ప్రాంతం. కోటిన్నర జనాభా కి ఒకే డంప్ యార్డ్.. జవహర్ నగర్ డంప్ యార్డ్. కానీ 2 లక్షల మంది జీవితాలు విషతుల్యం చేస్తున్నారు. దీనిమీద మా బీజేపీ గ్రీన్ ట్రిబ్యునల్ కి వెళ్ళింది. ప్రభుత్వాన్ని ఆదేశించిన పట్టించుకోవడం లేదు.. కాళేశ్వరం నోటీసుల గురించి..

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు, ప్రోటోకాల్ తెలియని వారు మాట్లాడుతుంటారు. అన్ని డిపార్ట్మెంట్ బిల్లులు విడుదల చేయాల్సిన భాధ్యత ఫైనాన్స్ డిపార్ట్మెంట్ మీద ఉంటుంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ సైదిరెడ్డి, మురళీధర్ గౌడ్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సత్యం, భూములకు సంబంధించిన ఇమాన్యుల్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి
# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది

**కాంగ్రెస్ అంటేనే మోసం..**

**ఈనెల 21న క్లాక్ టవర్ సెంటర్లో నిర్వహించే రైతు మహా ధర్నాకు పార్టీలకతీతంగా రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి.**

**నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.**



**నల్లగొండ జిల్లా బ్యూరో, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఎల్లుండి కేటీర్ పాల్గొనబోయే రైతు దర్నా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం అని, మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. ముఖ్యంగా రైతులను తప్పుడు వాగ్దానాలతో మోసం చేస్తున్న దని, రైతు రుణమాఫీ కేవలం 35 శాతం మందికి మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందని అన్నారు. అదే విదంగా రైతు భరోసా కూడా అనేక ఆంక్షలు పెట్టి... 15000 ఎకరాకు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000 అని చెబుతందని, అది కెసిఆర్ చేసిన వాగ్దానమని, ఇలా అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి... బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేయాలనీ మంగళవారం నల్లగొండ గడియారం సెంటర్ లో ఉదయం 10 గంటలకు కేటీర్ తలపెట్టిన రైతు మహాధర్నా కు పార్టీలకు అతీతంగా రైతులను పెద్ద ఎత్తున సమీకరించాలని పార్టీ శ్రేణులను కొరారు.

ఈ సమావేశం లో రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు.. చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీలు sk కరీం పాషా, నారబోయిన బిక్షం,లోడంగి గోవర్ధన్,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్, నల్లగొండ... మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మారగోని గణేష్,కో ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రి,మెరుగు గోపి,

వనపర్తి నాగేశ్వర్ రావు, బడుపుల శంకర్, ఉట్కూరు సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## సంగారెడ్డి పోస్టల్ డివిజన్‌లో నూతనంగా బిఎంఎస్ యూనియన్ ఆవిర్భావం

**సంగారెడ్డి,జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖలో ఒక కీలక ఘట్టం ఆదివారం నాడు ఆవిష్కృతమైంది.ఇప్పటివరకు సంగారెడ్డి డివిజన్ లో ఎఫ్ ఎన్ పి ఓ మరియు ఎన్ ఎఫ్ పి ఈ రెండు యూనియన్స్ మాత్రమే పనిచేస్తుండగా, ఈ రోజు బి ఎం ఎస్ అనుబంధ యూనియన్లు అయిన భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ సి, భారతీయ గ్రామీణ కర్మచారి సంఘ్ ల నూతన ఆవిర్భావం జరిగింది. ఆదివారం నాడు సంగారెడ్డి జరిగిన కార్యక్రమానికి గ్రూప్ సి సర్కిల్ ప్రెసిడెంట్ కిషోర్ గారు, గ్రూప్ సి సర్కిల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ గారు, జిడిఎస్ సర్కిల్ సెక్రెటరీ వినయ్ సుధీర్ గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.బిఎంఎస్ యూనియన్ అంటే దేశ హితం కోసం, డిపార్ట్మెంట్ హితం కోసం, కార్మికుల హితం కోసం పనిచేసే యూనియన్ అని సమావేశంలో పలువురు ముఖ్య వక్తలు మాట్లాడుతూ పేర్కొన్నారు. జాతీయ భావాలతో తమ యూనియన్‌లో చేరుతున్న సంగారెడ్డి డివిజన్ కు చెందిన పోస్టల్ గ్రూప్ సి మరియు జి డి ఎస్ ఉద్యోగులను వారు కండువా కప్పి అభినందించి బిఎంఎస్ యూనియన్ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బిఎంఎస్ గోడ పత్రికను కూడా వారు ఆవిష్కరించారు. సంగారెడ్డి పోస్టల్ డివిజన్ గ్రూప్ సి మరియు జిడిఎస్ తాత్కాలిక కమిటీలను వారు ఈ సందర్భంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ యూనియన్ నాయకులు, సభ్యులు పరమేశ్వర్, రాజేశ్వర్ శర్మ, సురేష్, రమేష్, రాజశేఖర్, అనిల్,ఆంజనేయులు, బాలకృష్ణ, శ్యామ్, శశిధర్, నరేష్,శివ రాజేందర్ కుమార్, సంయుక్త, స్వప్న, సాత్విక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం అందుకున్న బెల్లి యాదయ్యకు అభినందన సభ

**రామన్నపేట, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** బహుజన కవితా భాస్వరం డాక్టర్ బెల్లిల్లి యాదయ్య అని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి అన్నారు. కవి రచయిత డాక్టర్ బిల్లి యాదయ్య కు అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం వచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, సాహిత్య ప్రియుల ఆధ్వర్యంలో బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన స్థానిక వివేకానంద హై స్కూల్ లో బెల్లి యాదయ్యకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ బెల్లి యాదయ్య తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు గ్రామీణ ప్రాంతా నేపథ్యాలకు నిలువుటద్దం అన్నారు. రచనా శైలితో విద్యార్థులనే కాకుండా సమాజాన్ని కూడా చైతన్యం చేస్తున్నార న్నారు. కవులకు సామాజిక బాధ్యత ఉండాలని. సమాజంలో జరుగుతున్న అంతరాలపై, అసమానతలపై, వెనకబాటుపై రచనలు చేయాలని దానిని ఆచరించి చూపినవాడు బెల్లి యాదయ్య అన్నారు. అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పిల్లలమర్రి రాములు, ప్రజా గాయకుడు పీవీ రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బాసరరాజు



యాదగిరి, ప్రజావాగ్గేకారుడు చింతల యాదగిరి, కుక్కడపు రమేష్, గెజిటెడ్ అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు మెరుగు లింగయ్య, నీలా ఐలయ్య, మేడి మధుబాబు కళ్లెం ధనుజ ప్రజా నాట్య మండల జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, కందుల హనుమంతు, నీలా ఐలయ్య, మాజీ ఎంపిటిసి ఎండి రెహన్, మునికుంట్ల లెనిన్ మెట్టు శ్రవణ్ కుమార్,పండుగ రాజమల్లు, తుర్కపల్లి నరేష్, కళ్లెం ధర్మ లీల,పొట్లచెరువు గాయత్రి, మేకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు.ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

పసుపుబోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటొకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.

పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. “పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్ధతుగా లేఖలు సేకరించాను. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. పార్లమెంటును అనేక సార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేటు మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టాను.” అని వివరించారు.

బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్ధతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవు తోందని, దాంతో రైతులు నష్టపోతున్నారని, కాబట్టి దిగుమతులను నియంత్రించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగు తున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఎంపీ అర్వింద్‌కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని, తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారని విమర్శించారు.

“ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని అర్వింద్ బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అర్వింద్ అన్నారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే... అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు ? ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు ? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి.” అని మండిపడ్డారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు.

సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు




# గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని గుమ్మల్ల సీతారాం రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

### గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం

**మొయినాబాద్ జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని సురంగల్గ్రామానికి చెంగిన బీ జె పీ మండల కార్యదర్శి గుమ్మ ల్ల సీతారాం రెడ్డి జి ఎస్ ఆర్ ఎస్ పి ఎల్ సెక్షన్ -3(సురంగల్ ప్రీమియర్ లీగ్).క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.టోర్నమెంట్ లో 6 క్రికెట్ జట్లు. పాల్గొనగా అందులో ఫైనల్ మ్యాచ్ కు చేరుకున్న హైదరాబాద్ జట్టు, గుజరాత్ జట్టు హెూరా హెూరీగా తలపడగా హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి సాధించగా, గుజరాత్ జట్టు రెండో స్థానంలో నిలబడి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర నాయకులు సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి ,బీ జె పీ మండల అధ్యక్షులు మాదపురం శ్రీకాంత్ చేతుల మీదుగా విజేత జట్టు కెప్టెన్ ఎన్ మహేష్ రెడ్డి కి రు. 20వేల నగదు బహుమతి షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టు కెప్టెన్ బోర్ర సందీప్ కు రూ. పదివేలు నగదు షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత చాలా ఉందని తమ సమయాన్ని వృధా చేయకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని చెప్పారు. క్రీడారంగంలో రాణిస్తే యువతకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. యువత. చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ కోశాధికారి ప్రభు యాదవ్, బీజేవైయం సెల్ కన్వినర్ ప్రశాంత్ గౌడ్, వినయ్ రెడ్డి, రాజుయాదవ్, బొర్ర జగన్, నారంరెడ్డి, గౌతమ్ రెడ్డి,శేఖర్ చారి, అంజన్ కుమార్,,జ్ఞానేశ్వర్,బ్యాగరీ వినోద కుమార్,కరూళ్ళ కన్నా, కె కిట్టు, మేకల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అనిల్,నిర్దులా ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆతిఫ్, ఆదిల్, ఈగ సాయి రెడ్డి, మల్లేష్ గౌడ్, సందీప్ రెడ్డి, ఎర్రోళ్ల రామచందర్, పవన్ రెడ్డి, అంజియదవ్,దురేష్ యాదవ్, శంభు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్, (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలో కనక మామిడి గ్రామ సమీపంలో గల వ్యవసాయ క్షేత్రంలో సాయి గార్డన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగాయి వారంతా పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక వేదిక మీదకు ఉపాధ్యాయులు గురు వులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు మాట్లాడుకున్నారు కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరం బ్యాచ్ చెందిన 10 తరగతి పూర్తి చేసి విద్యార్థుల బయటకు వెళ్లారు. 25 ఏళ్ల తర్వాత వారు ఒకే వేదిక మీద కలు సుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసు కున్నారు. గత రెండు రోజులుగా శ్రమించి అందరినీ పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.

విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా చిన్న నాటి జ్ఞాపకాలను నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఒకరికొకరు కలుసుకొని ఆలింగనం చేసుకొని ఎలా ఉన్నారు బాగోగులు తెలుసుకున్నారు ఆ రోజుల్లో అట్లా ఉండే... ఈ రోజు ఇట్లా అయ్యావా అనుకోని ఆశ్చర్యపోయే విధంగా ఒక్కసారిగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు కుటుంబ వివరాలు ఉద్యోగ ఉపాధి కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వారంతా ఒక రోజంతా సరదాగా గడిపారు కార్యక్రమంలో



పూర్వ విద్యార్థులు , పానగారి కుమార్,దామోదర్ రెడ్డి, వీర చారి, సుమన్ జి, బాలకృష్ణ, పండు రంగం, నర్సిములు, విశాల్ రెడ్డి,మీనా కుమారి, ఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి రెండో వారం బోనాలు

### కొమరవెల్లిలో మొదటి ఆదివారం బోనాలు

**మొయినాబాద్, జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొమరవెల్లి మల్లన్న బోనాలు మొదటి ఆదివారం బోనాలు జరిగాయని రెండో ఆదివారం చిలుకూరులో ప్రతి సంవత్సరం జరుగుతాయని ఆలయ చైర్మన్ సంగేరిమల్లేష్ అన్నారు కొమరవెల్లి లో ఏడు వారాలు చిలుకూరులో ఏడు వారాలు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున బోనాలు కూడా జరుగుతాయని దేవాలయ కమిటీ అధ్యక్షుడు అన్నారు ఆదివారం బోనాలకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఘనంగా బోనాలు చేసుకున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని వసతులు కల్పించామని ఆయన అన్నారు అదేవిధంగా మిగతా ఆరు వారాలు కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి చూసుకుంటామని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ అన్నారు , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ , కమిటీ సభ్యులు, యాదయ్య గౌడ్,కుమార్ గౌడ్ ,గౌర నరసింహ,మల్లేష్ గౌడ్,రాజేందర్ గౌడ్,బల్ రాజ్ ,సిద్దు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు అందజేసిన కేఎల్ఆర్

### మహేశ్వరం ఆస్పత్రి అభివృద్ధికి ప్రభుత్వం చేయూత కేఎల్ఆర్

**మహేశ్వరం, (వార్త వేదిక సూర్య):** గ్రామాల్లో అనారోగ్యం, రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.
ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 27మందికి సీఎంర్ఫ్ చెక్కులను అందించారు.
ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత పెరిగిందన్నారు.
అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను ముందే గుర్తించి ఆస్పత్రుల్లో చేర్పితే ముందే ఆర్థిక సహాయం ఎల్ ఓ సి లెటర్ ఆఫ్ క్రెడిట్ అందిస్తామని కిచ్చెన్న సలహా ఇచ్చారు.
పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఎన్ని కోట్లు ఖర్చు అయినా... కాంగ్రెస్ ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని సీఎంర్ఫ్ లబ్ధిదారులతో కేఎల్ఆర్,అన్నారు.



పేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ సేవలు, వైద్య సౌకర్యాలను ప్రజలందరికీ తెలియజేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సూచించారు. సీఎం రేవంత్,కి మరోసారి కృతజ్ఞతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతోపాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో అగ్రభాగం ఆడపడుచులకే కేఎల్ఆర్

### మహిళలకు కాంగ్రెస్‌లోనే ఉన్నత పార్టీ పదవులు

### సోలార్ ప్లాంట్స్, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే సిలెండర్, ఇళ్లు, రేషన్ కార్డులు అమ్మలకే కె.ఎల్.ఆర్

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కందుల సమతా ప్రకాష్ ను కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అభినందించారు.
తుక్కుగూడ కె ఎల్ ఆర్ , కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా కేఎల్ఆర్, మాట్లాడుతూ... హస్తం పార్టీ, సోనియాగాంధీ, నాయకత్వంలో ఆడపడుచులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని కొనియాడారు. భవిష్యత్‌లో మహిళలకు అధిక రిజర్వేషన్లు, పదవులు, ఉన్నత స్థానాల్లో అవకాశాలు వస్తాయని... వాటన్నింటినీ బాధ్యతతో అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు కిచ్చెన్న. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయ కత్వం ఎంతో నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు మహేశ్వరం నియోజకవర్గంలో మహిళా నాయ కత్వం బలోపేతం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్లల్లో అధిక సీట్లు కేటాయిస్తామని కెఎల్ఆర్,భరోసా ఇచ్చారు.



మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 సిలెండర్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, పదవులపై ఎక్కువ ప్రచారం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సూచించారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత ప్రకాష్ ,శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఘనంగా శ్రీనిత్య జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 19(వార్త వేదిక సూర్య):** సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అద్వరయంలో ఆమె ఆఫీస్ లో ఘనంగా సొండె వెంకట్ అనిత కుమార్తె శ్రీనిత్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సరిత, సంకీర్త్, టోఫెల్, బాషా, హరికృష్ణ, అవినాష్, శామీర్, ఫహీం తదితరులున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభకు తరలివెళ్ళిన ఉద్యమకారులు

**తొర్రూర్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభకు టి యు ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, తొర్రూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్‌ల ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి మానుకోట సభకు భారీగా తరలి వెళ్లడం జరిగింది ఈ యొక్క



కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్, వాసిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు కొండ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకన్న, మన్యం వెంకన్న, మండల కోశాధికారి మంగళపల్లి నాగరాజు, కొమ్ము శ్రీనివాస్, బేత మల్ల సుధాకర్, బండ పుల్లయ్య, విద్యాసాగర్, బండ వీరయ్య, వేల్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మేకల మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సికింద్రాబాద్ జనవరి 19 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యు టి ఎఫ్) హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావుకు మేనమామ అయినా మేకల మహేష్ వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ.... మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు అదేవిధంగా మరి ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని పేర్కొన్నారు.



# మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కందుల సమత ప్రకాష్

**మహేశ్వరం వార్త వేదిక సూర్య:** రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, ఆధ్వర్యంలో, ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కమిటీ సమావేశంలో, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జై భీమ్ భరత్, ఆమెను , మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షురాలుగా కందుల సమత ప్రకాష్, నియమించారు,నాపై నమ్మకంతో గొప్ప బాధ్యతలు ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు పార్టీ బలోపదానికి మహిళా కాంగ్రెస్ బలపదానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురా లుగా సమతా ప్రకాష్, ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు, సునీతారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భారత్, ఆధ్వర్యంలో గాంధీభవన్లో నియామక పత్రం అందుకోవడం జరిగిందని తెలిపారు నియామక పత్రం తర్వాత నియోజకవర్గం పెద్దలకు నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి దీప భాస్కర్ రెడ్డి,కి ఏనుగు జంగారెడ్డి చల్ల నరసింహారెడ్డి,కి పారిజాత నర్సింహారెడ్డి,కి తీగల అనిత రెడ్డి,కి నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు మహిళా నాయకురాలకు నా శ్రేయోభిలాషులకు అందరికీ నాయొక్క ధన్యవాదాలు,



# పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**మహేశ్వరం, (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన "శ్రీ పండుగ సాయన్న, విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విగ్ర హాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం



సంతోషంగా ఉందన్నారు ఇక్కడ ప్రదేశాలు జన సందోహంతో పండగ వాతావర నాన్ని తలపించేలా ఉందన్నారు, పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శనంగా తీసు కోవాలని, అన్యాయం ఎక్కడ జరిగిన ఎదురించే తత్వం కలిగి ఉండాలని, పండగ సాయన్న జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా అందించాలన్నారు.

# ఎయిమ్స్‌లో తగినంత వైద్య సిబ్బందిని నియమించాలి

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 19 (వార్త వేదిక సూర్య):** బీబీనగర్ లోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో సరిపడు వైద్య సిబ్బందిని నియమించి అన్ని రకాల వైద్యం అందించుటకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున స్థానిక సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక సంస్థగా బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ పనులు నత్త నడకన నడవడంవల్ల, నిర్మాణమై ఉన్న భవనాల్లో వైద్య సేవలు ప్రారంభించినప్పటికీ పూర్తిస్థాయి వైద్యం అందకపోవడం వల్ల ప్రజలు ఇప్పటికీ ప్రైవేటు హాస్పిటల్స్ కి వెళ్ళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల స్పెషలైజేషన్ డాక్టర్స్ ను, సిబ్బందిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ విధానంలో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ, వార్డ్ బాయ్స్ తదితర విభాగాల్లో సిబ్బందిని భర్తీ చేసే విషయంలో సదరు కాంట్రాక్టర్



లక్షల రూపాయలను తీసుకొని నియమిస్తున్నట్టుగా మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓపి విభాగంలో మాత్రమే సేవలందిస్తూ ప్రాథమిక చికిత్స వరకు మాత్రమే సేవలందిస్తున్నారని, దీర్ఘకాలిక రోగాలకు, యాక్సిడెంట్ లాంటి ఎమర్జెన్సీ సేవలను అందించట్లేదని, చివరికి ప్రసూతి సేవలు కూడా డాక్టర్స్ లేరనే నెపంతో డెలివరీలు చేయట్లేదని అన్నారు. ఇంతటి దయనీయ స్థితిలో ఎయిమ్స్ ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ కు సుమారు పది జిల్లాల ప్రజలు వైద్య సేవల కోసం వస్తున్నారని వారికి సరైన వైద్యం అందకపోవడం వల్ల తిరిగి ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్ళి లక్షల రూపాయలు వెచ్చించవలసి వస్తుందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, సయ్యద్ ఉమర్, ఒవల్దాస్ సతీష్, పొట్ట యాదమ్మ, నాయకులు రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రవణ్, మాదారం శివకుమార్, మంద కిరణ్ కుమార్, కంచిమేకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**వలిగొండ జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తామని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

ఆదివారం ఇటీవల వలిగొండ నుండి కాటిపల్లి వరకు 33 కోట్ల రూపాయల నిధులతో మంజూరు అయిన బిటి రోడ్డు శంకుస్థాపనకు అనువైన ప్రాంతాన్ని పరిశీలించి, నూతనంగా ప్రకటించిన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గంఈ నెల 21 మంగళవారం ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లు పాల్గొంటున్న సందర్భముగా మార్కెట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26 నుండి పంపిణి చేయనున్న



సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పంపిణి కార్యక్రమానికి అధికారులు సర్వే చేస్తున్నారని, మంజూరు కానీ వారు అధైర్యపడొద్దని, సంక్షేమ పథకాలు ఇందిరమ్మ రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియగా అందజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహా స్వామీ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, తుమ్మల యూగందర్ రెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి,బెలిద నాగేశ్వర్, చిలుగూరి సత్తి రెడ్డి, పలుసం సతీష్,చెరకు శివయ్య, బత్తిని సహదేవ్, గరిసె రవి, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, బుగ్గ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ సతీమణి మృతి పట్ల

# మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే కుంభం నివాళులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి శ్రీమతి రోజా అనారోగ్యంతో హైదరాబాదులో



యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం 6 గంటలకు మృతి చెందారు. ఆదివారం నాడు భువనగిరి పట్టణంలోని మీనా నగర్‌లో ప్రమోద్ కుమార్ సగృహంలో ఆమె భౌతిక దేహానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ప్రమోద్ కుమార్‌ను ఓదార్చి ఎలా జరిగింది అని అడిగి తెలుసుకుని కన్నీరుపెట్టారు. పిల్లల వివాహాలు కూడా చేయకుండానే అనారోగ్యంతో చనిపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కమిషన్ మెంబర్లు రాపోలు జయప్రకాష్, బాల లక్ష్మి , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరికరి ప్రీతం. మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ క్యామ మల్లేష్, బోనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్, పట్టణ పుర ప్రముఖులు పోతనక్ రోజా భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీనా నగర్ లోని ఏఎన్ఆర్ కాలనీ నుండి సాగిన అంతిమయాత్ర హైదరాబాద్ రోడ్డు మీదుగా హైదరాబాద్ చౌరస్తా హౌసింగ్ బోర్డ్ సింగన్నగూడెం చౌరస్తా నుండి స్మశాన వాటికలో దాన సంస్కరణలు ఈ అంతిమయాత్రలో భువనగిరి నియోజకవర్గం వ్యాప్తంగా త్వరలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఆత్మకూర్ (ఏం),జనవరి 19 (వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25 న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం తెలియజేశారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతు సిపిఎం ప్రజాసమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు.

సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తుకార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదార వాద ఆర్థిక విధానాలు




పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు.ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య,మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి , యస్ కే హైమద్,యస్ కే అహ్మద్,లింగారెడ్డి జి. స్వామి, కె. సోమ్మయ్య, కాల్వల రాములు, కిష్టయ్య, బిక్షపతి,మొగిలిపాక చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇందిర ఇండ్లు జారీకి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



అన్నారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా నిర్దేశిత గడువులోగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సర్వే నెంబర్లు రైతులకు సంబంధించిన పట్టా భూములను అసైన్ స్థలాలను పరిశీలించి అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు . రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని అర్హుల ఎంపిక చాలా ముఖ్యమని అన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలని భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగు యోగ్యం కాని అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.

అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరివేత కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. దారిద్ర రేకకు దిగువ ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని గ్రామ సభలో వార్డుల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడా పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలో ప్రజలందరూ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ



అధికారి గోపాల్, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారిని శైలజ, ఎం పి ఓ మజీద్, ఎమ్మార్ఐలు గుత్తా వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, ఏపీవో కృష్ణమూర్తి , సర్వేయర్ సాయి తదితరులు పాల్గొన్నారు.




## వికలాంగుల సంక్షేమానికి

# కేంద్ర బడ్జెట్‌లో 5% కేటాయించాలి

**మోత్కూరు,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు కనీస 300 రూ..5000 రూ.. వరకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల అధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో కార్డులు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, అన్ని రకాల రైళ్లలో వికలాంగులకు రాయితీని పునరుద్ధరణ చేయాలని ,కేంద్ర బడ్జెట్‌లో 5% వికలాంగుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి10న ఢిల్లీలో మహా



ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు.ఈ ధర్నాకు మద్దతు తెలపాలని కోరుతూ ఆదివారం మునుగోడు శాసనసభ్యులు మునుగోడులో ఆయన నివాసంలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి కరపత్రాలు అందించి వారి చేతుల మీదుగా విడుదల చేశామన్నారు. తాము ఇచ్చిన వినతిపై ఆయన సానుకూలంగా స్పందించి తాము చేసే ప్రతి ఉద్యమానికి అండగా ఉంటానని తెలిపినట్లు నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం భువనగిరి డివిజన్ కార్యదర్శి గడ్డం యాదగిరి, నాయకులు బోడ యాకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ మహా పాదయాత్రకు

# బయలుదేరిన నాయకులు

**వలిగొండ, జనవరి 19 (వార్తావేదిక సూర్య):** ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని మానుకోటలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ మాహ పాదయాత్రకు వలిగొండ మండలంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, యాదాద్రి జిల్లా అధ్యక్షులు గంధమల్ల



బాలయ్య, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ మల్లం వెంకటేశం గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కదిరేని స్వామి తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**వలిగొండ జనవరి 19 (వార్తావేదిక సూర్య):** మండలపరిధిలోని గోకారం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మద్దెల సత్తయ్య ఆదివారం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి కాలు విరిగి తీవ్ర గాయాలు



అయ్యాయి. అతనిని వెంటనే భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. బాధితునికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందజేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

**వలిగొండ,జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాదారి నరసింహ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా వారి ఆర్థిక పరిస్థితికి చలించి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆదివారం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగె బిక్షపతి, భీమనబోయిన బిక్షపతి, మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్, మాజీ ఉపసర్పంచ్ వెలిసోజు విష్ణు చారి, షేక్ మౌలానా, ముద్దసాని వెంకట్ రెడ్డి, మర్ల కుమార్, జక్కా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఎమ్మెల్యే సామేల్ రాక

**మోత్కూరు, జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
ఈ నెల 20న ఉదయం 11బీ00 గంటలకు మోత్కూరు మున్సిపల్ జరిగే సర్వసభ సమావేశం లో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని.. మధ్యాన్నం 12:00 గంటలకు దాచారం గ్రామంలో ఎం.జి.ఎన్. ఈ.జి.ఎస్ నిధులతో చేపట్టే అంగన్ వాడీ నిర్మాణ చేపట్టే పనులను శంకుస్థాపన చేస్తారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు తెలిపారు.

## ఈనెల 21న వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**రామన్నపేట,జనవరి 19 (వార్త వేదిక సూర్య):**



ఈనెల 21న వలిగొండ మండల కేంద్రంలోని ఉదయ్ శ్రీ ఫంక్షన్ హాల్ లో రామన్నపేట వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు రామన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ నూతన చైర్మన్ భీమ్లా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డిలతో పాటు డైరెక్టర్లు ప్రమాణం చేయను న్నారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 21 నుండి 24 వరకు గ్రామ సభలు

**మోత్కూరు, జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ,ఏళ్ళు, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలకు అర్హు లైన లబ్ధి దారులను గుర్తించెందుకు 21 న అనాజీపురం,పాలడుగు, దాచారం, పాటిమాట్ల 22న



ముశిపట్ల, పనకబండ 23న పొడిచేడు, సదర్శపూర్, 24న రాగిబావి, దత్తప్పగూడెం గ్రామాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు నిర్వ హిస్థున్నట్లు ఎంపీడీఓ బాలాజీ తెలిపారు.

## సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి


**వలిగొండ, జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆరూర్,రెడ్లరేపాక గ్రామాలలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించి అధికారులతో



మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఎంపిక నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా, పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎంపిఓ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోటకొండూరు, జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
ఏరా ఒరేయ్ అంటూ పలకరించుకునే చిన్ననాటి స్నేహితులంతా మళ్ళీ ఒకే చోట కలుసుకున్నారు .వారి కలయికకు ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



వేదిక అయింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఒకరినొకరు పలకరించుకున్నారు తమ ఆర్థిక ఉద్యోగ సామాజిక విషయాలను పంచుకున్నారు .పాఠశాల మొత్తం కలిసి తిరుగుతూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వేంకటేశ్వర్లు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి పుష్పలత రమేష్ వెంకట్ రమేష్ రెడ్డి,పూర్వ విద్యార్థులు ప్రమీల నవ్య. భాగ్యలక్ష్మి జయ మత్స్యగిరి రెడ్డి .శ్రీశైలం. వెంకట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చెయ్యండి: శాంతికుమార్

**మోత్కూరు. జనవరి 19 (వార్త వేదిక సూర్య):** ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న, సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయ్యాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఆ పార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాకుండా, శాశ్వత ప్రాతిపాధికన పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదలందరికి అందేవిధంగా ఈ పథకాలు అమలు చేయ్యాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారేంటి అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, పాలనలో కానరావడం లేదని, గత ప్రభుత్వం బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రయనిస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ఈసభలో చర్చించనున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పొలిటిబ్యూరో సభ్యులు బృందాకారత్, బి.వి.రాఘవులు హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, చిప్పలపల్లి మల్లమ్మ, ఎల్లారెడ్డి, అంజిరెడ్డి, బిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం

### - కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
రేషన్ కార్డు దరఖాస్తులు గ్రామ సభల్లోనూ తీసుకోవడం జరుగుతుంది. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటన లో తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటా మని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు



కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తుసమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.



## 21న నల్లగొండ జరిగే రైతు మహా ధర్నాను విజయవంతం చేయండి

### - మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్

**మోత్కూరు, జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
రైతుల రుణమాఫీ విషయంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ ఆరోపించారు ఆదివారం నాడు మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా దొరి కిన దొంగ అడ్డగోలుగా హామీలు ఇస్తూ రాష్ట్ర ప్రజలను మోస చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు కాంగ్రెస్ నాయకులు ప్రస్టేషన్‌లో బి.ఆర్.ఎస్ కార్యాలయాలపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు మేం అధికారంలో ఉన్నప్పుడు అందరితో సహాయంతో ఉన్నామని... తాము తల్చుకుంటే కాంగ్రెస్ లో ఒక్కరు మిలగరని అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్ పొద్దున లేస్తే తిట్టడమే పని పెట్టుకుని నేడు అధికారం ఏడాది దాటినా కేసీఆర్ తిట్టడమే కాకుండా తమ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ ను ఈ..కార్ రేస్ లో అక్రమంగా కేసు పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటేనే మోసం, దగా ప్రజలక విశ్వసనీయత కోల్పోయరని అన్నారు. రుణమాఫీ అంతా బోగస్ ఎకరానికి 15 వేలు ఇస్తామని మాట తప్పరన్నారు. ఢిల్లీకి 28 సార్లు ఉత్తి ఖాళీలతో వచ్చిన రాష్ట్రంలో 6 మంత్రులఖాళీగా ఉన్న భర్తీ చేసే దమ్ము లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామ పోరుకై ఈ 21న నల్లగొండలో జరిగే ధర్నాకు ముఖ్య అతిదిగా కె.టి.ఆర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈధర్నాకు ఉమ్మడి నల్లగొండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్.మోత్కూరు, అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయ కులు రచ్చ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బయ్యని పిచ్చయ్య, చౌగోని సత్యం, బండెల శ్రీను, అయోధ్య, విద్యాసాగర్, ధర్మేంద్ర రెడ్డి గజ్జి మల్లేష్, శైలజ, ఇంద్రజ్యోతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మహాసభలు జయప్రదానికై ఇంటింటికి ప్రచారం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వాహిస్తూ విరాళాల సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడే సిపిఎం పార్టీకి ప్రజలు ఆదరించాలని కోరారు పెద్ద ఎత్తున ప్రజలు సహకారం అందించారు. 25వ తేదీన జరిగే బహిరంగ సభకు ప్రజలు కదిలి రావాలని కోరారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు కేంద్ర ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు పేదలకు వణుగోరింది ఏమీ లేదని పెట్టుబడిదారులు కార్పోరేట్ శక్తులకు మాత్రమే లాభం



చేకూర్చాలని తెలిపారు అడుగడుగునా జీఎస్టీ రూపాయి పతనం జీడీపీలో వెనుకబతుతనం సాధించిన విజయలని ఇద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులుపోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్, శాఖ కార్యదర్శి పందుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## అర్థిక సహాయం అందజేత

**మోటకొండూరు,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన బుర్గా నారాయణ గౌడ్ మృతి చెందారు.వారి అంత్యక్రియలు నిమిత్తం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000 అర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్ రెడ్డి ,ప్రసన్న కుమార్ రెడ్డి ,ఇనుగంటి సత్యనారాయణ శర్మ, పాల సెంటర్ చైర్మన్ పైల్ల సుదర్శన్ రెడ్డి,కల్లూరి సత్యనారయణ గౌడ్, షిగ అంజయ్య గౌడ్, గంధమల్ల లింగస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ఒకే కుటుంబంలో తల్లి కొడుకులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు

**మోత్కూరు,జనవరి 19 (వార్త వేదిక సూర్య):** ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్ )నిధుల కొరకు అప్లై చేయగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సహకారంతో మంజూరైన చెక్కులను ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి,చేతుల మీదుగా లబ్ధిదారులు కోట రాజు 54,000 వేలు కోట నాగలక్ష్మి 19,000 వేలు మొత్తం 73 వేల రెండు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కారుపోతుల



వెంకన్న గౌడ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మెంట నగేష్,అంబటి విజయ్ కుమార్, మెంట నర్సింహ, అన్నెపు మల్లేష్, కూరేళ్ల శ్రీరాములు, గోలుసుల దుర్గయ్య, గుండు శ్రీను,బీసు శ్రవణ్, అన్నెపు సతీష్, వంగరి రాములు,పల్లె భిక్షం, పసునూరి రమేష్, మెంట యాదగిరి, మడిపడిగ సాయి కృష్ణ,బుషిపాక నరేష్,కూరేళ్ల పక్కిర్, గాజుల మహేష్,యాలపట్ల సతీష్, దేశపాక వెంకటయ్య, కోట రమేష్,కొనతం రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ

**ఆలేరు,జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
సైనిక గ్రూప్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్సై రాజనీకర్ చేతుల మీదుగా పేద,మధ్యతరగతి కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్(ఆర్మీ,సీఆర్పీఎఫ్,సి ఐ ఎస్ ఎఫ్ ఐటీబీపీ,బీఎస్ఎఫ్)తదితర



పోలీస్ ఉద్యోగాల కోసం నిజాయితీగా కష్టపడి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రజనీకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సలహాలు,సూచనలు ఇస్తూ బాగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలి ఇంకొందరికి చేయుతగా,ఆదర్శంగా నిలవాలి అని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సైనిక గ్రూప్ ఫౌండర్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్,కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్, ఎస్సై ఫైజల్, ఎస్సై విజయ, ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్సి జహంగీర్,అభ్యర్థులు పాల్గొన్నారు.

## దంతూరి బాల నరసయ్య గౌడ్ కుటుంబాన్నీ పరామర్శించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి, నీటి సంఘం చైర్మన్ గడ్డమీది చిన్న సోమయ్య

**గుండాల,జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
ఆదివారం సుద్దాల గ్రామానికి చెందిన దంతూరి బాలనర్సయ్య గౌడ్ ఇటీ వల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసు కున్న గడ్డమీది పండరి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది నీటి సంఘం చైర్మన్ చిన్న సోమయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ సంద



ర్భంగా వారు మాట్లాడుతూ దంతూరి బాలనర్సయ్య గౌడ్ ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నరు. దంతురి బాల నరసయ్య గౌడ్ వారి పాటలతో స్వాగతం పలికారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్ దంతూరి శ్రీనివాస్ గౌడ్ లను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాశాంతి ఏక్స్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే దంతూరి భాస్కర్ యాదాద్రి జై గౌడ్ ఉద్యమ నాయకుడు మహేష్ గౌడ్, కోల ప్రవీణ్ గూడ రోహిత్, ఎండీ అన్వర్ ఎండీ షబ్బీర్ ఎండీ కలీం తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి

**- కార్మిక,కర్షక ఐక్యత సదస్సులో తుమ్మల వీరారెడ్డి**



**నల్లగొండ జిల్లా బ్యూరో,జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** ఆరుగాలం కష్టపడుతున్న రైతుకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నందున కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీసం మద్దతు ధర చట్టం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 1982 జనవరి 19న కనీస మద్దతు ధర చట్టం కోసం జరిగిన సాధారణ సమ్మె వ్యవసాయ కార్మికులను కార్మికులను ఏకం చేసి సాధించిన విజయం ఆ పోరాటంలో అమరులైన అమర త్వాన్ని స్మరించుకుంటూ నాటి నుండి జనవరి 19న కార్మిక,కర్షక ఐక్యత దినోత్సవం జరపాలని జాతీయ కమిటీల పిలుపుమేరకు ప్రతి సంవ త్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాటినుండి సిఐటియు రైతాంగ పోరాటాలకు సంఘీభావనిధిగా ప్రతి సభ్యుడు ఒక రూపాయి చొప్పున జనవరి 19న అమరవీరుల గౌరవార్థం సంఘీభావ నిధి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

రైతాంగం చేస్తున్న పోరాటాలకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. నేడు బిజెపి మూడవసారి అధికారం లోకి వచ్చిన తర్వాత కార్పొరేటు వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయా రంగంలోకి కార్పొరేట్ విధానాలను తీసుకువచ్చి రైతులను కూలీలుగా మార్చి పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి దిగ జార్చాయని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకాన్ని తీసుకువస్తే నేడు బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని అన్నారు.

రైతాంగాన్ని కనీస మద్దతుల చట్టం ,ఉపాధి హామీ రక్షణ కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం రైతులు, కార్మికులు ,వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ, సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నలపరాజు సైదులు, అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, తెలకలపల్లి శ్రీను, గోలి నరసింహ కట్ట అంజయ్య, పేర్ల సంజీవ, పందుల లింగయ్య, వడ్డే ధనమ్మ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు
# గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న**



**నల్లగొండ బ్యూరో,జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 20వ తారీకు సోమవారం రోజు ఉదయం 10:30 గంటలకు జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని, వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని కోరుతూ జరుగు ధర్నాలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా.అధ్యక్షుడు కొండా వెంకన్న . కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గీత కార్మికులను కోరారు.ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మండల ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు ఉప్పల గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కొండా వెంకన్న మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని, వృత్తిచేస్తున్న క్రమంలో జిల్లాలో అనేక ప్రమాదాలు జరిగి చాలామంది గీత కార్మికులు మృతి చెందారు. తీవ్రగాయాల పాలవడంతో వారికి జీవన ఉపాధి కూలిపోయి కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వము కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పనిచేస్తున్నామని చెప్పడం వరకే పరిమితం అవుతున్నారని,గీత కార్మికుల ఓట్లను కొల్లగొడుతూ వారి సంక్షేమానికి కనీసం బాధ్యత తీసుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో కల్లు గీత వృత్తి చేస్తూ ప్రమాదానికి గురైన మృతి చెందిన కుటుంబాలకు రావలసిన ఏడు కోట్ల రూపాయల బకాయిలను మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఐదు నెలల క్రితము కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేస్తున్న సందర్భంగా లష్కర్ గూడాలో వెంటనే నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారని, కానీ ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్స్గ్రేషియా మంజూరైన కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న 25.వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను ఓకే విడతగా పంపిణీ చేయాలని కోరారు.

ఈనెల 20న నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి కల్లుగీత కార్మికుల ఆవేదన తెలియజేయాలని ఉద్దేశంతో జరుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సంఘం నాయకులు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)అభ్యర్థి
# పులి సరోత్తం రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

**ఉపాధ్యాయ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.**

**తపస్ నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా సమావేశంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ నిబంధనలు తెప్పించి జిహెచ్ఎం ఆ పై స్థాయిలో ఉన్నటువంటి మండల విద్యాధికారి డైట్ లెక్చరర్ జూనియర్ లెక్చరర్ ఉన్నత ప్రమోషన్లు,అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ వచ్చేలా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా తపస్ ప్రయత్నం చేస్తుంది అని అన్నారు.గత ఎన్నికల్లో సిపిఎస్ మద్దతుతో గెలిచినటువంటి అభ్యర్థులు ఈ 6 సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సిపిఎస్ రద్దు కోసం వాళ్ళు చేసిన ప్రయ త్నాలు శూన్యమని అన్నారు.

సిద్ధాంత నిబద్ధత కలిగినటువంటి ఉపాధ్యాయులు జాతీయవాద భావప్రియ సంఘం అభ్యర్థి అయిన నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి విధంగా ఇచ్చినటువంటి హామీల నెరవేర్చడంలో కూడా పూర్తిగా విఫలమైందని ఉపాధ్యాయు లకు రావాల్సిన జిపిఎఫ్,పెండింగ్ బిల్స్, డిఏలు పిఆర్సి పెండింగ్ బిల్స్ విషయంలో ప్రభుత్వం తాత్సరం చేయడం పెట్ల ఉపాధ్యా యులు తీవ్ర మైన ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఓడీలను అనుభవిస్తూ ఉపా ధ్యాయ సంక్షేమాన్ని విస్మరించినటువంటి ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఓటు రూపంలో బుద్ధిచెప్పాలని కోరారు.ఈ సమా వేశంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఇరుగు శ్రీరామ్,బత్తిని భాస్కర్ గౌడ్ , రాష్ట్ర సహాధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి,రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, జిల్లా నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, నర్సిరెడ్డి, చనగోని యాదయ్య ,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు తపస్ శ్రేణులు పాల్గొన్నారు.




## 21న నల్లగొండలో కెటిఆర్
# రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, జనవరి 19 (వార్త వేదిక సూర్య):** ఎల్లుండి 21 వ తారీఖు నాడు నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ నందు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా మహా దర్నా కలదు ఇట్టి రైతు దర్నా కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ & మాజీ మంత్రివర్యులు కెటిఆర్ విచ్చేయుచున్నారు కాగా ఈ రోజు మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీలో గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అబద్దాలు మాట్లాడు తున్నారని చెప్పారు.. కెసిఆర్ రైతు బంధు కింద 10 వేలు ఇచ్చారు.. కాగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 15 వేలు ఇస్తామని చెప్పి అధికారములోకి వచ్చి సంవత్సరం దాటిన ఇంత వరకు ఇవ్వలేదని దుయ్యబట్టారు.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలములో అమలు చేసి చిత్తశుద్ధిని నిలబెట్టు కోవాలని తెలిపారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా 21 వ తారీఖు నాడు రైతు దర్నా చేపట్టడం జరిగినది కావున ఈ దర్నా కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విధ్యార్ధి నాయకులు, మహిళలు, రైతులు మరియు కె సి ఆర్ గారి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని తెలిపారు. కార్యక్రమములో డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోషీన్ అలీ, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి,అంగోతు హాతీరాం నాయక్, మక్దూమ్ పాషా, ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య,ధనావత్ బాలాజీ నాయక్,కుర్ర సేవ్య నాయక్, అమరావతి సైదులు, చోగాని బిక్షం గౌడ్, మిరియాల మధుసూదన్, జేరిపోతుల రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, షోయబ్, బారెడ్డి అశోక్ రెడ్డి,చిర్ర మల్లయ్య యాదవ్, పునాటి లక్ష్మీ నారాయణ,ఐల వెంకన్న, సందేశీ అంజన రాజు,రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దుర్గా ప్రసాద్ గుడిసె, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, నాగభూషణం, కట్టా మల్లేష్ గౌడ్, కోల రామ స్వామి, ప్రకాష్ నాయక్, ఫయాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన కిషన్ నాయక్

**దేవరకొండ, జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ ఒక లక్ష రూపాయలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే వారన్నారు .దేవరకొండ నియోజకవర్గం పరిధిలో ఆలయాల నిర్మాణం కోసం ,ఆలయాల అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ శివ ,రాజా, మధు నాయక్, కుమార్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న చీదేటి వెంకటరెడ్డి

**నల్లగొండ బ్యూరో,జనవరి 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):** కనగల్ మండలం దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మంచినీళ్ల బావి గ్రామ మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇందుకు సంబంధించి సంబంధిత దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉ. 10.15 గంటలకు దర్వేశిపురంకు చేరుకొని కొత్తగా ఎన్నికైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయించనున్నారు.






## పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ పరామర్శించారు.

## జిల్లా స్థాయి షటిల్, క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** నకిరేకల్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నోముల




నరసింహయ్య చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళు లర్పించి, అనంతరం జిల్లా స్థాయి షటిల్ పోటిలను, క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలసిన ఎస్సీ కార్పొరేషన్ నాయకులు

**నల్లగొండ టౌన్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ.కార్పొరేషన్ చైర్మన్ . నాగరిగారి. ప్రీతం ను ఎస్సీ కార్పొరేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, బోడ స్వామి.నార్కట్ పల్లి మండల ఎస్సీ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ చింత. విజయకుమార్ నేకిరేకల్. నియోజకవర్గ ఎస్సీ కార్పొరేషన్ నాయకులు చింత సైదులుపాల్. చింత శివశంకర్, చింత సునీల్ చింత. మహేష్ చింత స్వామి, చింత విక్రమ్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమావేశం

**చౌటుప్పల్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని కొయ్యల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 – 87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎల్లగిరి గ్రామ సమీపంలోని ఎస్ విఆర్ కన్వెన్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. అప్పటికీ, ఇప్పటికీ జరిగిన పరిణామాలను గుర్తు చేసుకుని ఇప్పుడు చేస్తున్న పనులను, ఉద్యోగాలను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. గత 38 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను, అప్పటి చిలిపి చేష్టలను, గురువుల విద్యా బోధనలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల సత్తిరెడ్డి, ఎల్లం బావి గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, కే సురేందర్ రెడ్డి, కే ప్రభాకర్, సిహెచ్ విజయ శేఖర్, ఎం బాలయ్య, కే రాంరెడ్డి, బి మంగమ్మ, ఎం నిర్మల, కె అరుణ, బి శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి నాగారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### ఇంటింటి సర్వేలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**చౌటుప్పల్,జనవరి 19 (వార్తా వేదిక సూర్య):** ఇంటింటి సర్వే రిపోర్టులలో, రికార్డులలో తప్పులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ



నాగారం గ్రామాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయా లన్నారు. ఇట్టి సర్వేలో జిల్లా కలెక్టర్ వెంట చౌటుప్పల్ ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి, మండల తహశీల్దార్ యస్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఎంపీడీవో సందీప్ కుమార్, ఏఈఓ లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించిన బీసీ సంఘం నాయకులు

**చౌటుప్పల్ జనవరి 19 సూర్య:** నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎల్లల గూడెం గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్ట్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్ మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ ఈ నెల 15 నా బుధవారం రోజున పరమ



పదించినారు. ఆదివారం 5వ రోజు సందర్భంగా వారి నివాసం కు వెళ్లి పార్వతమ్మ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించడంతో పాటు సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించిన బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వీరమళ్ళ లింగయ్య గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఘనం నర్సింహ కురుమ, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజానికే దిక్సూచి నవభారత్

### ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి వార్తాపత్రికలు

### నవభారత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జనవరి 19 (వార్త వేదిక సూర్య):**
నవభారత్ దినపత్రిక జర్నలిజానికే దిక్సూచి గా నిలుస్తోందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నవభారత్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వార్తాపత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సమాజ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై సమగ్ర వార్తలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్న వార్తాపత్రిక నవభారత్ అని కొనియాడారు.



# సాగునీటి సాధన కోసం ఐక్యంగా పోరాడాలి

### - ప్రొఫెసర్ భగవంత రెడ్డి

### ఎల్లగిరిలో సమావేశమైన ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి

**చౌటుప్పల్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):**
ఎడారిగా మారిన చౌటుప్పల్ పరిసర ప్రాంత గ్రామాలకు సాగునీటి సాధనే లక్ష్యంగా ఈ ప్రాంత రైతు సంఘం ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ జలసాధన పోరాట సమితి ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి గ్రామ స్టేజి వద్ద ఉన్న రిక్కల నిర్మలా నర్సిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రైతు నాయకుడు మెట్టు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో చౌటుప్పల్ మండలంలోని తుప్రాన్ పేట, దండు మల్కాపురం, కైతాపురం, ముకుదోనిబాయి, ఎల్లగిరి, అంతమ్మగూడెం, కోయలగూడెం, దేవలమ్మ నాగారం, పీపల్ పాహాడ్, అల్లాపురం, దర్మోజీ గూడెం, లక్కారం, తంగేడుపల్లి, దామెర, చింతలగూడెం, నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం, కొత్లాపురం, చిమిర్యాల, అల్లందేవి చెరువు,



మహమ్మదాబాద్, శేరి గూడెం, సర్వేలు తదితర గ్రామాల ప్రజలు వర్షాలు లేక ఎడారిగా ఉన్న ఈ ప్రాంతాన్ని చిన్నఏటి నుంచి సాగునీటి సాధన కోసం ముక్త కంఠంతో పోరాడాలని రైతులు నిర్ణయించారు. పోరాటానికి ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి పేరును ఖరారు చేస్తూ సమితి పేరుతో గ్రామాలలో కమిటీలను వేసి సాగునీటిని సాధించే వరకు పోరాటం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ జలసాదన పోరాట సమితి ప్రొఫెసర్ కట్టా భవంతరెడ్డి మాట్లాడుతూ సాగునీటి సాధన కోసం తన అమూల్యమైన సలహాలను ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గోపి సుధాకర్, మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి, తడక మోహన్, బూడిద జగన్ మోహన్ రెడ్డి, బూడిద దేవేందర్ రెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్ తదితర రైతు నాయకులు, రైతులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమలకు, మద్దతు ఇచ్చే అధికారులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలి

### - ప్రముఖ పర్యావరణ వేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి

**చౌటుప్పల్, జనవరి 19 (వార్తా వేదిక సూర్య):**
తాగే నీటిని, పీల్చే గాలిని, భూమిని, పండే పంటలను కాలుష్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న రసాయన పరిశ్రమలకు, వారికి మద్దతు ఇస్తున్న అధికారులకు వ్యతిరేకంగా బాధితులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ప్రముఖ పర్యావరణ వేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ కె పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య పరిశ్రమలకు, వారికి మద్దతిస్తున్న అధికారులకు వ్యతిరేకంగా బాధిత రైతుల నాయకుడు చౌటుప్పల్ డివిజన్ లోని పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామానికి చెందిన గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాధిత రైతులు, ప్రజలు నిరాహారదీక్ష చేశారు. ఈ నిరాహార దీక్షకు ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి తన సంపూర్ణ మద్దతును తెలుపుతూ మాట్లాడారు. చౌటుప్పల్ డివిజన్ లోని వివిధ గ్రామాలలో ఉన్న రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న జల, వాయు, కాలుష్యం వల్ల భూగర్భ జలాలు, భూమి పూర్తిగా కలుషితమైపోయి పంటలు పండక పోవడమే కాదు కాకుండా, రసాయన వ్యర్థాల వల్ల మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని, ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారన్నారు. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు కూడా పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పరిశ్రమలకే పరోక్షంగా సహకరిస్తున్నారని, పాలకులు కూడా పెట్టుబడిదారులకే వత్తాసు పలుకుతున్నారని ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి ఆరోపించారు.




రసాయన పరిశ్రమలు విడుదల చేసే జల, వాయు కాలుష్యాన్ని తక్షణమే అరికట్టాలని, పరిశ్రమలకు సహకరిస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్ట్ లు ఇస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కాలుష్యం వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 52 వేలను పూర్తిగా వెంటనే రైతులకు అందించాలి, జల వాయు కాలుష్యాన్ని అరికట్టలేని పరిశ్రమలను తక్షణమే ఇక్కడ నుండి తరలించాలి, అంతమ్మ గూడెం గ్రామంలో కంటిన్యూస్ అమ్బియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలి, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. బాయిత రైతులు చేపట్టిన పోరాటాన్ని సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించాలని, పోరాటం మరింత ఉధృతం చేయాలని ఆయన తెలిపారు. గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరాహార దీక్షలో రావుల శివరాజు, రావుల శశికిరణ్, వస్పరి లింగయ్య, నరసింహ, రావుల పాండు, వస్పరి హరి స్వరూప్, గుమ్మి అనసూయ, వస్పరి రేణుక, పార్వతమ్మ, శారదమ్మ, శశిరేఖ, అక్షిత లు కూర్చోగా పెద్ద ఎత్తున రైతులు మద్దతుగా పాల్గొన్నారు.

### గుడి చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి - కల్పన దంపతుల ఆధ్వర్యంలో

# సర్వేల్ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవం (జాతర) లగ్నం ముహూర్తం పత్రిక

**సంస్థాన్ నారాయణపురం, (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి 92 వ వార్షికోత్సవం జాతర ఘనంగా నిర్వహింపబడును. ఈ యొక్క మహోత్తరమైన కార్యక్రమం కోసం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి– కల్పన దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి లగ్నం పత్రిక వ్రాసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాలు తేదీ 07-02-2025 శుక్రవారం రోజున మాఘ శుద్ధ దశమి రోజున ఉదయం 10 గంటలకు గణపతి పూజ కార్యక్రమం, స్వామి వారి అభిషేకం, అలంకరణ జరుపబడును. రాత్రి 9:30 నిమిషాలకు కన్యా లగ్నం నందు స్వామివారి కళ్యాణం జరుపబడును.

తేదీ 08-02-2025 రోజున శనివారం మాఘశుద్ధ ఏకాదశి రోజున ఉదయం 7.00 గంటలకు స్వామివారి మహాన్యాస రుద్రాభిషేకం, ఆంజనేయ స్వామి వారికి సింధూరంతో అర్చన జరుపబడును. రాత్రి 7.00 గంటలకు నంది వాసన సేవ జరుపబడును. తేదీ 09-02-2025 ఆదివారం రోజున మాఘ శుద్ధ ద్వాదశి రోజున అభిషేకం,అలంకరణ చేయబడును. రాత్రి తెల్లవారు జామున సోమవారం 3 గంటలకు రథం, హెూమం, రథోత్సవం జరుపబడును. తేదీ 10-02-2025 సోమవారం




మాఘ శుద్ధ త్రయోదశి రోజున ఉదయం 8.00 గంటలకు చక్ర రథం జరుపబడును.

ఇట్టి కార్యక్రమం భాస్కర్ రాయి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ మహేష్ శర్మ చే జరుపబడును. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ బృందం మరియు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ డైరెక్టర్లు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ బిడ్డకి అరుదైన గౌరవం

### జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ డాక్టరేట్ అవార్డు పొందిన ఆర్.బి. రాములు

**సమస్థాన్ నారాయణపురం,జనవరి 19 (వార్తా వేదిక సూర్య):**
తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు మొదటి వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో చిట్టినగర్‌లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు మరియు ఒరిస్సా రాష్ట్రాలవారీగా స్వచ్ఛంద సేవ సమస్త అసోసియేటెడ్ విత్ మాచవరం గౌరీ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించినటువంటి గణేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం ఏ మతమైనా ఏ కులమైన మానవుడు జీవించడం ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి మానవుడు మనోధర్మం పాటిస్తూ వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీసుకోకుండా అడుగు వేయాలి అప్పుడే సమాజంలో ఉన్నటువంటి మంచి చెడులను గ్రహించ వచ్చుని, ఆడ మగ తేడా లేకుండా అందరికీ విలువనిస్తూ ముందుకు సాగడమే మనోధర్మ మానవత్వాన్ని మను గడను కొంతమంది విద్రోహ శక్తులు శాసిస్తున్నాయని తెలిపారు. గురువును దైవ భావంతో చూసినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుంది.

హిందువుల ఆరాధ దైవంగా కొలిచే గోమాతను రక్షించుకోవాలి హిందువైనా ముస్లిం అయినా క్రైస్తవులైన అందరికీ వ్యవసాయ రంగానికి ఆదరించి వెన్నంటి ఉండేటువంటి గోమాతను రక్షించుకుందాం కాపాడుకుందాం అని పిలుపు నీచ్చారు. అనంతరం వ్యవస్థాపక తెలంగాణ సాంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డు అధ్యక్షులు మాచవరం గౌరీ శంకర్ మాట్లాడుతూ ఎంతోమంది చిన్నారులు ఏ లాభం ఆశించకుండా తనలో ఉన్నటువంటి కళను నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఐదు



రాష్ట్రాల నుండి వచ్చిన చిన్నారులకు ధన్యవాదాలు తెలుపుతూ చిన్నారి పిల్లలు తమ ఆటపాటలతో భరతనాట్యం కూచిపూడి వివిధ రంగాలకు ఆటలను ఆడిస్తూ ఉత్సాహభరితంగా విజయవాడలో మారుమోగింది.

ఇలాంటి భవిష్యత్తు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారానే భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజల కలలను కళారూపాలను జీవం పోసినట్లుగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు డాక్టర్లు జాతీయ అవార్డు గ్రహీతలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమముకి బంగారు తాతారావు,డాక్టర్ పెదగాడి మోహన్,నర రవిశంకర్,గుర్రం జయరాజ్,అలియాస్ రాంబాబు,ఫరాక్,శ్రీవల్లి కైరిక నందిని ఏనుగు సాయి తిరుమల రెడ్డి కార్యక్రమంలో పాల్గొని,అనంతరం కళాకారులకు బహుమతి తో పాటు ప్రధానోత్సవం జరిగింది ఫీల్డ్ ఘనంగా సన్మానించి సత్కరించారు.

## ఆలయ ప్రతిభకు క్రిటిక్స్ ప్రశంసలు

సోషల్ మీడియాల్లో చురుగ్గా ఉండేవారికి ఆలయ.ఎఫ్ పరిచయం అవసరం లేదు. నటి పూజా భేడి నటవారసురాలు ఆలయ ఫర్నిచర్ వాలా బాలీవుడ్‌లో ప్రతిభావంతురాలైన నటి. తాను నటించిన తొలి సినిమాతోనే ఈ భామ అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీకపూర్, ఖుషి కపూర్, అనన్య పాండే లాంటి భామలకు



ఆరంభ చిత్రంతో వచ్చిన టాక్ కంటే, ఆలయ నటించిన మొదటి సినిమాకు మంచి పేరొచ్చింది. ప్రారంభ నటిగా ఆలయ ప్రతిభను క్రిటిక్స్ ప్రశంసించారు. అయితే తనకు మొదటి చిత్రం విడుదలైన తర్వాత ఆశించినన్ని అవకాశాలు రాలేదని నిర్మొహమాటంగా చెప్పింది ఆలయ. ఫర్నిచర్ వాలా. అయితే ఆలయ నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిమానులను నిరాశపరచదు. ఇటీవల ఈ భామ పోటీ ప్రపంచంలో ఇతర నెపో కిడ్స్‌కి ధీటుగా పోటీపడుతూ వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా మరో కొత్త ఫోటోషూట్ ని ఆలయ షేర్ చేసింది. బికినీలో ఈ బ్యూటీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఆలయ రకరకాల భంగిమల్లో స్టన్నర్‌గా మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం అభిమానులు ఈ ఫోటోషూట్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. బాలీవుడ్ లో బంధుప్రీతి గురించి చాలా చర్చ సాగుతోంది. కానీ ఇతర నెపో కిడ్స్ లాగా, ఆలయ ఎందుకు ప్రజాదరణ పొందలేదో నాకు అర్థం కాలేదు అని ఒక అభిమాని రెడ్డిట్ లో వ్యాఖ్యానించాడు. ఆమె(ఆలయ) నిజానికి వారి కంటే చాలా బాగుంది. ఆమె బాగా నటించగలదు. నేను ఆలయ నటించిన మొదటి సినిమా చూశాను. ఆమె తన మొదటి సినిమాలోనే చాలా మంచి నటనను కనబరిచింది. అనన్య, సారా, జాన్వి కంటే ఆలయ ఎక్కువ అర్హురాలు అని నేను అనుకుంటున్నాను.. అని అన్నారు. ప్రముఖ నటి పూజా బేడి, వ్యాపారవేత్త ఫర్హాన్ ఫర్నిచర్‌వాలా కుమార్తె అయిన అలయ 2020లో సైఫ్ అలీఖాన్‌తో కలిసి -జవానీ జానేమాన్‌తో బాలీవుడ్‌లో నటిగా రంగ ప్రవేశం చేసింది.

## 'భైరవం' టీజర్ లాంచ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ భైరవం' టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్ లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్ గా నటిస్తున్నారు.





### యువి క్రియేషన్స్‌లో

## వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈరోజు తన పుట్టినరోజును జరుపు కుంటున్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యూమరస్ అండ్ అడ్వంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ చవరుణ్‌తేజ్15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది, దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది. పోస్టర్ కొరియన్ టెక్స్ట్‌తో సీక్రెట్ ని మరింత పెంచుతుంది. When haunting turns hilarious అనే ట్యాగ్ ప్రత్యేకంగా నిలుస్తుంది - ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యూమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండో-కొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది. ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన 'కంచె' సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు.

## కోర్ట్ - స్టేట్ VS ఎ నోబడీ' ఫస్ట్ లుక్

వాల్ పోస్టర్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్సయిటింగ్ మూవీ 'కోర్ట్ - స్టేట్ vs ఎ నోబడీ'. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్ ని చూస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది. మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీ దేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్ గా వుంది. ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## పావలా శ్యామలకు హీరో ఆకాష్ జగన్నాథ్ సాయం

ఆర్థిక ఇబ్బందులు, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్ కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్ కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నారు.



## గ్రాండ్‌గా 'ప్రేమంటే' లాంచ్

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్ లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ల పై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ 'ప్రేమంటే' అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, "థ్రిల్-యూ ప్రాప్తిరస్తు" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభమైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది.



## వరల్డ్‌వైడ్‌గా 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్‌తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్ లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైనమిక్ గా కనిపించారు. సినిమా ప్రమోషన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికా శర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్, గ్లింప్స్ , మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**